






[వివరణ యూట్యూబ్ లో చూడ్డానికి నొక్కండీ]



# హజ్ పుణ్యానికి సమానమైన సత్కార్యాలు




కూర్పు: ముహమ్మద్ నసీరుద్దీన్ జామిఈ

https://wa.me/966533458589

# 1- విద్య నేర్చుకొనుటకు లేదా నేర్పుటకు మస్జిదుకు రావడం

مَنْ غَدَا إِلَى الْـمَسْجِدِ لَا يُرِيدُ إِلَّا أَنْ يَتَعَلَّمَ خَيْرًا أَوْ يُعَلِّمَهُ كَانَ لَهُ كَأَجْرِ حَاجٍّ تَامٍّ حَجَّتُهُ

[مسند الشاميين للطبراني - صحيح الترغيب ٨٦ حسن صحيح عن أبي أمامة]

**ఏ వ్యక్తి అయితే కేవలం ఒక మంచి విషయాన్ని నేర్చుకోవాలని, లేదా నేర్పించాలన్న సదుద్దేశ్యంతో మస్జిద్ కి వెళతాడో అతనికి పూర్తి హజ్జ్ చేసినంత పుణ్యం లభిస్తుంది.**

( అబూ ఉమామ ﵁ ఉల్లేఖనం, సహీ తర్గీబ్ 86. హసన్, సహీ).

**ధర్మ విద్య నేర్చుకొనుటకు** వెళ్ళే వ్యక్తి మార్గాన్ని అల్లాహ్ స్వర్గం వైపునకు సులభం చేస్తాడు, అతని స్థానాలను పెంచుతాడు. అతని కొరకు విశ్వంలోని ప్రతీదీ దుఆ చేస్తుంది. ధర్మవిద్య నేర్పే పుణ్యం మరణం తర్వాత కూడా సదఖయే జారియాగా ఉంటుంది. స్వచ్ఛమైన ఆలిములే అల్లాహ్ యొక్క వలీలు మరియు ప్రవక్త వారసులు. అతను ముజాహిద్ ఫీసబిలిల్లాహ్ తో సమానుడు. ధర్మజ్ఞానం సమావేశాల్లో పాల్గొనేవారి పాపాలు మన్నించడతాయి. సకీనత్ (ప్రశాంతత) దిగుతుంది, దైవదూతలు ఆవరించుకుంటారు, అల్లాహ్ కారుణ్యం వారిని చుట్టుముట్టుతుంది.

# 2- ఫర్జ్ నమాజు కొరకు మస్జిద్ వెళ్ళుట, సలాతుజ్జుహా చేయుట

مَنْ خَرَجَ مِنْ بَيْتِهِ مُتَطَهِّرًا إِلَى صَلاَةٍ مَكْتُوبَةٍ فَأَجْرُهُ كَأَجْرِ الْـحَاجِّ الْـمُحْرِمِ وَمَنْ خَرَجَ إِلَى تَسْبِيحِ الضُّحَى لاَ يُنْصِبُهُ إِلاَّ إِيَّاهُ فَأَجْرُهُ كَأَجْرِ الْـمُعْتَمِرِ [أبوداود ٥٥٨، صحيح الترغيب ٣٢٠ حسن]

తమ ఇంటి నుండి వుజూ చేసుకొని ఫర్జ్ నమాజు చేయుటకు బయలుదేరే వ్యక్తికి ఇహ్రాం స్థితిలో ఉన్న హాజీ లాంటి పుణ్యం లభిస్తుంది. మరెవరయితే కేవలం సలాతుజ్జుహా ఉద్దేశ్యంతో లేస్తారో అతనికి ఉమ్రా చేసే వ్యక్తి లాంటి పుణ్యం లభిస్తుంది.

(అబూ ఉమామ ﵁ ఉల్లేఖనం. అబూ దావూద్ 558, సహీ తర్గీబ్ 320)

# 3- ఫర్జ్ నమాజుల తర్వాత జిక్ర్

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جاءَ الفُقَرَاءُ إِلَى النَّبِيِّ ﷺ فَقَالُوا: ذَهَبَ أَهْلُ الدُّثُورِ مِنَ الأَمْوَالِ بِالدَّرَجَاتِ العُلا، وَالنَّعِيمِ المُقِيمِ يُصَلُّونَ كَمَا نُصَلِّي، وَيَصُومُونَ كَمَا نَصُومُ، وَلَهُمْ فَضْلٌ مِنْ أَمْوَالٍ يَحُجُّونَ بِهَا، وَيَعْتَمِرُونَ، وَيُجَاهِدُونَ، وَيَتَصَدَّقُونَ، قَالَ: «أَلاَ أُحَدِّثُكُمْ إِنْ أَخَذْتُمْ أَدْرَكْتُمْ مَنْ سَبَقَكُمْ وَلَمْ يُدْرِكْكُمْ أَحَدٌ بَعْدَكُمْ، وَكُنْتُمْ خَيْرَ مَنْ أَنْتُمْ بَيْنَ ظَهْرَانَيْهِ إِلَّا مَنْ عَمِلَ مِثْلَهُ تُسَبِّحُونَ وَتَحْمَدُونَ وَتُكَبِّرُونَ خَلْفَ كُلِّ صَلاَةٍ ثَلاَثًا وَثَلاَثِينَ»

ఒక రోజు పేద ప్రజలు ప్రవక్త ﷺ సన్నిధికి వచ్చి, ప్రవక్తా! ధనికులు తమ సిరిసంపదల మూలంగా గొప్పగొప్ప హోదా, అంతస్తులు, శాశ్వత సౌఖ్యాలు పొందగలుగుతున్నారు. వారు మాలాగా నమాజులు, ఉపవాసాలు పాటిస్తున్నారు, పైగా అధిక ధనం ఉన్నందున హజ్, ఉమ్రా, జిహాద్ మరియు దాన ధర్మాలు చేస్తున్నారు అని అన్నారు. ప్రవక్త ﷺ చెప్పారు: నేను ఒక మాట చెప్పనా! మీరు గనక దానిని నిష్ఠగా (పాబందీగా) పాటించారంటే మిమ్మల్ని మించిపోయినవాళ్ళతో మీరు సమానులవుతారు, ఆ తర్వాత మీతో మరెవరూ పోటీ ఉండరు. ఈ పద్ధతిని అనుసరించేవారు తప్ప మీరే అందరికంటే శ్రేష్ఠులయిపోతారు. ప్రతి నమాజ్ తర్వాత సుబ్ హానల్లాహ్, అల్ హందులిల్లాహ్, అల్లాహు అక్బర్ 33 సార్లు పలకండీ.

(అబూ హురైరా رضي الله عنه బుఖారీ 843).

వేరే హదీసుతో తెలుస్తున్నదేమిటంటే: ఆ మూడు జిక్రులు 33+33+33=99 అవుతాయి. ఒక్కసారి “లాఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్” చదవాలి. 100 పూర్తవుతాయి.

మరిన్ని వివరాలకు నొక్కండీ

# 4- ఫజ్ర్ తర్వాత సూర్యోదయం వరకు జిక్ర్ చేయుట

مَنْ صَلَّى الْغَدَاةَ فِي جَمَاعَةٍ ثُمَّ قَعَدَ يَذْكُرُ اللهَ حَتَّى تَطْلُعَ الشَّمْسُ ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ كَانَتْ لَهُ كَأَجْرِ حَجَّةٍ وَعُمْرَةٍ تَامَّةٍ تَامَّةٍ تَامَّةٍ [ رواه الترمذي ٥٨٦، صحيح الترغيب ٤٦٤ – حسن لغيره]

**ఎవరు ఫజ్ర్ నమాజ్ జమాతుతో చేసుకొని అదే స్థలంలో కూర్చొని సూర్యోదయం వరకు అల్లాహ్ జిక్ర్ చేస్తూ ఉండి ఆ తర్వాత రెండు రకాతుల నమాజు చేస్తారో అతనికి సంపూర్ణ హజ్ ఉమ్రాల పుణ్యం లభిస్తుంది.**

(అనస్ ﵁ ఉల్లేఖనం. తిర్మిజి 586, సహీ తర్గీబ్ 464, హసన్ లిగైరిహ్)

# 5- హజ్ ఉమ్రాల సంకల్పం

إِنَّمَا الدُّنْيَا لِأَرْبَعَةِ نَفَرٍ، عَبْدٍ رَزَقَهُ اللهُ مَالًا وَعِلْمًا فَهُوَ يَتَّقِي فِيهِ رَبَّهُ، وَيَصِلُ فِيهِ رَحِمَهُ، وَيَعْلَمُ للهِ فِيهِ حَقًّا، فَهَذَا بِأَفْضَلِ الْمَنَازِلِ، وَعَبْدٍ رَزَقَهُ اللهُ عِلْمًا وَلَمْ يَرْزُقْهُ مَالًا فَهُوَ صَادِقُ النِّيَّةِ يَقُولُ: لَوْ أَنَّ لِي مَالًا لَعَمِلْتُ بِعَمَلِ فُلَانٍ فَهُوَ بِنِيَّتِهِ فَأَجْرُهُمَا سَوَاءٌ [رواه الترمذي ٢٣٢٥، صحيح]

ఈ ప్రపంచం నాలుగు రకాల వారికి ఉంది; ఒకతనికి అల్లాహ్ ధనము మరియు ధర్మజ్ఞానం ప్రసాదించాడు, అతను ధన సంపాదన మరియు ఖర్చు పెట్టే విషయంలో తన ప్రభువుతో భయపడుతూ ఉంటాడు, బంధుత్వాలను పెంచుకుంటాడు, అందులో అల్లాహ్ యొక్క హక్కేమిటో తెలుసుకొని నెరవేరుస్తూ ఉంటాడు, ఇలాంటి వ్యక్తికి అత్యుత్తమ స్థానం. మరో వ్యక్తికి అల్లాహ్ ధర్మజ్ఞానం ప్రసాదించాడు, కాని ధనమివ్వలేదు, అయినా అతను సత్సంకల్పం గలవాడు గనక ఇలా అంటాడు: నా వద్ద గనక ధనముంటే నేను ఫలానా వ్యక్తిలాగా ఖర్చు చేస్తాను. అతనికి తన సంకల్పం ప్రకారంగా ప్రాప్తిస్తుంది. వారిద్దరికీ సమానమైన పుణ్యం. (అబూ కబ్షా అన్మారీ رضي الله عنه ఉల్లేఖనం. తిర్మిజి 2325, సహీ ). (మిగతా ఇద్దరి ప్రస్తావన హదీసులో చూడండి).

# 6- తల్లిదండ్రుల పట్ల సద్వర్తన

ఒక వ్యక్తి ప్రవక్త వద్దకు వచ్చి 'జిహాద్ లో పాల్గొనాలని కాంక్ష ఉంది, కాని శక్తి లేదు' అని విన్నవించుకుంటే, ప్రవక్త ﷺ "నీ తల్లిదండ్రులున్నారా" అని అడిగారు, 'నా తల్లి ఉంది' అని అతనంటాడు, అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారు:

فَاتَّقِ اللهَ فِيهَا، فَإِذَا فَعَلْتَ ذَلِكَ فَأَنْتَ حَاجٌّ وَمُعْتَمِرٌ، وَمُجَاهِدٌ

"ఆమె విషయంలో నీవు అల్లాహ్‌తో భయపడుతూ ఉండు, ఇలా ఉన్నావంటే నీవు హజ్, ఉమ్రాలు మరియు జిహాద్ చేసేవారితో సమానం.

(అనస్ رضي الله عنه ఉల్లేఖనం. షుఅబుల్ ఈమాన్ బైహఖీ 7451, అల్ అహాదిసుల్ ముఖ్తారా 1857 హసన్)

# 7- హజ్ చేసేవారికి సహాయపడుట

مَنْ جَهَّزَ غَازِيًا أَوْ جَهَّزَ حَاجًّا ، أَوْ خَلَفَهُ فِي أَهْلِهِ أَوْ فَطَّرَ صَائِمًا كَانَ لَهُ مِثْلُ أُجُورِهِمْ مِنْ غَيْرِ أَنْ يَنْتَقِصَ مِنْ أُجُورِهِمْ شَيْءٌ

ఎవరైతే యుద్ధవీరుని లేదా హాజీ యొక్క సామాను సిద్ధపరిచాడో, లేదా వారి వెనక వారి ఇంటివారిని కనిపెట్టి, వారికి సహాయంగా నిలిచారో, లేదా ఉపవాసికి ఇఫ్తార్ చేయించారో, అతనికి (ఆ యుద్ధవీరుని, హాజీ మరియు ఉపవాసికి సమానమైన) పుణ్యం లభిస్తుంది. మరియు వీరి పుణ్యాల్లో ఎలాంటి కొరత జరగదు.

(జైద్ అల్ జుహనీ ﵁ ఉల్లేఖనం. సహీ ఇబ్ను ఖుజైమా 2064. సహీ)

## 8- మస్జిద్ ఖుబాలో నమాజు చేయుట

الصَّلَاةُ فِي مَسْجِدِ قُبَاءٍ كَعُمْرَةٍ

**మస్జిదు ఖుబాలో నమాజు చేయుట ఉమ్రాతో సమానం.**

(ఉసైద్ బిన్ జుహైర్ అన్సారీ ﵁ ఉల్లేఖనం. తిర్మిజి 324. షేఖ్ అల్బానీ సహీ అన్నారు)

## 9- రమజాన్ లో ఉమ్రా చేయుట

فَإِنَّ عُمْرَةً فِيهِ تَعْدِلُ حَجَّةً

**రమజానులో చేసే ఉమ్రా హజ్ తో సమానం.** మరో ఉల్లేఖనం లో ఉంది: **నాతో హజ్జ్ చేయడంతో సమానం అన్నారు ప్రవక్త.**

(ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం. ముస్లిం 1256)